ప్రతి రైతుకి సమాచారం
సమృద్ధి వైపు అడుగు

— రైతు బలం... దేశం బలం —

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంపుటం : 01
• సంచిక : 02
• తేది : 27 అక్టోబర్ 2026
మంగళవారం
• పేజీలు : 04



చామంతి పూలతో లాభాల బాట..

పండగల డిమాండ్‌ను అందిపుచ్చుకున్న రైతు రఫీ

నరపాల, అనంతపురం జిల్లా (టీ మీడియా ప్రత్రినిధి) :
అనంతపురం జిల్లాలోని నరపాల మండలం వెంకట్టాం గ్రామానికి చెందిన రైతు రఫీ చామంతి పూల సాగుతో మంచి ఆదాయం అందుకుంటున్నారు. పండగల సమయంలో పెరిగే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని రఫీ ఆరు ఎకరాల భూమిని మూడు భాగాలుగా విభజించి దశలవారీగా వేవ్వేరు రకాల చామంతి మొక్కలను నాట్టారు.



ఇప్పటికే రెండు ఎకరాల్లో నాటిన పంట నుంచి తొలికోతను పూర్తి చేయగా, దాదాపు ఒక టన్ను పూల ఉత్పత్తి పచ్చింది. కిలోకు రూ.200 చొప్పున అమ్మకు సుమారు రూ.2 లక్షల ఆదాయం పచ్చిందని ఆయన తెలిపారు.

మొత్తం సాగులో పెట్టుబడి దాదాపు రూ.2.25 లక్షలుగా ఉందన్నారు. వరి ఇతర ఎకరాల్లో దశలవారీగా పూల కోతలు చేయడంతో రాబోయే నెలల్లో మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

రఫీ ఉత్పత్తి చేసిన చామంతి పూలను అనంతపురం, బెంగళూరు, చెన్నై, మైసూరు మార్కెట్లకు తరలిస్తున్నారు. నాణ్యతతో ఉన్న చామంతి పూలకు కిలోకు రూ.275 వరకు ధర లభిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

పండగల సీజన్‌లో చామంతి పూలకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉండటంతో రైతుకు మంచి లాభాలు వస్తాయని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో పడిపోయిన కూరగాయల ధరలు

కూకట్‌పల్లి, గుంటూరు రైతు మార్కెట్లో తాజా ధరలు (అక్టోబర్ 26)

హైదరాబాద్/గుంటూరు (టీ మీడియా):
తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు తగ్గుదల కొనసాగుతున్నాయి. అక్టోబర్ 26 నాటి తాజా మార్కెట్ ధరల ప్రకారం, కూకట్‌పల్లి మరియు గుంటూరు రైతు మార్కెట్లలో ప్రధాన కూరగాయల ధరలు క్రింది విధంగా ఉన్నాయి.



కూరగాయ	కూకట్‌పల్లి ధర (రూ./కేజీ)	గుంటూరు ధర (రూ./కిలో)
టమోటా	27	40
వంకాయ	18	23
బెండకాయ	40	14
పచ్చిమిర్చి	48	54
క్యాబేజీ	13	-
బీన్స్	55	-
ఉల్లిపాయ	40	35
బంగాళాదుంప	-	25

రూ.5,000 దాటిన వడ్ల ధర

కేశముద్రం మార్కెట్‌లో జై శ్రీరామ్ రకం క్వింటాల్‌కు రూ.5,016

మహబూబాబాద్ జిల్లా (టీ మీడియా ప్రతినిధి) :
మహబూబాబాద్ జిల్లాలోని కేశముద్రం మార్కెట్‌లో పడ్డ ధరలు గణనీయంగా పెరిగాయి. జై శ్రీరామ్ రకం పడ్డు కేంటాల్‌కు రూ.5,016 వరకు పలికినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఇది ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (MSP) రూ.2,961 తో పోలిస్తే దాదాపు రూ.2,000కి పేపైగా ఎక్కువ.



మార్కెట్‌లో పడ్డ ధరలు ప్రాంతాలవారీగా మారుతూ ఉంటాయని వ్యాపారులు తెలిపారు. ప్రస్తుత ధరల పెరుగుదలకు డిమాండ్ పెరగడం, మార్కెట్‌కు వచ్చే సరుకు తగ్గడం ప్రధాన కారణాలుగా వెల్లొన్నారు.

పండగల సీజన్ మరియు మిల్లుల కొనుగోలులో పెరుగుదల కారణంగా పడ్డకు మంచి ధరలు లభిస్తున్నాయని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకురావాలనే సూచించారు.